క్లుప్తంగా

ప్రజా సమస్యల పరిష్కారానికే జననాడి



సమస్యలు వింటున్న శ్రీనుబాబు

ముత్తారం: గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజానాడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నేత దుద్దిళ్ల శ్రీనుబాబు తెలిపారు. మండలంలోని ఇప్పలపల్లి(రామకృష్ణాపూర్), హరిపురంలో శుక్రవారం జననాడి కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సమస్యలు విని అక్కడికక్కడే కొన్ని పరిష్కారం చేయడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, నాయకులు మద్దెల రాజయ్య, అల్లం కుమారస్వామి, తాని ప్రభాకర్, వేల్పూరి సంపత్‌రావు పాల్గొన్నారు.

డ్రైనేజీల్లో కవర్లు వేయొద్దు

పెద్దపల్లిరూరల్: డ్రైనేజీల్లో చెత్త చెదారం, ప్లాస్టిక్ కవర్లు వేయొద్దని 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి అన్నారు. పెద్దపల్లిలోని కమాన్ ప్రాంతంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. డ్రైనేజీలు శుభ్రం చేసి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. వార్డు ఆఫీసర్ గద్దల శ్రీనివాస్ పాల్గొన్నారు.

గిరిజన హాస్టల్‌లో ఆదివాసీ దినోత్సవం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి శివారు రంగంపల్లిలోని గిరిజన సంక్షేమ వసతిగృహంలో శుక్రవారం తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్, నాయకులు కళ్యాణ్, తిరుపతి, రమేశ్, శ్రీనివాస్, సమ్మయ్య, వార్డెన్ శ్రీనివాస్, సుదర్శన్, విక్రమ్ ఉన్నారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టండి

పెద్దపల్లిరూరల్: దోమలు వృద్ధి చెందడంతో డెంగీ, తదితర వ్యాధులు ప్రబలే అవకాశమున్న కారణంగా దోమల నివారణ చర్యలు చేపట్టాలని కీటకజనిత వ్యాధుల ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీరాములు అన్నారు. పెద్దపల్లిలో శుక్రవారం బ్రీడింగ్ చెక్కర్స్‌తో సమావేశమై పలు సూచనలు చేశారు. ఉమామహేశ్వర్, నరేశ్ తదితరులు ఉన్నారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం



కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్లో 1976–77లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం అదే పాఠశాలలో 2023–24లో పది, తొమ్మిది, ఎనిమిది తరగతుల్లో ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పూర్వ విద్యార్థులు నార్ల వెంకన్న, కేతుపెల్లి మాధవరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాజమల్లయ్య, హెచ్ఎం సునీత పాల్గొన్నారు.

ప్రజాసంఘాల నిరసన

గోదావరిఖని: కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో కేంద్రం తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ వేల్పుల కుమారస్వామి, నాయకులు ఎరవెల్లి ముత్యంరావు, శైలజ, ఆర్ల సందీప్, సాగర్, నరసయ్య, రామాచారి, బిక్షపతి, రాజయ్య, శ్రీనివాస్, బాలకృష్ణ, గణేశ్, శివ, శివకుమార్, సురేశ్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులివ్వాలి

రామగుండం: సింగరేణి ప్రభావిత ప్రాంత మున్సిపాలిటీల అభివృద్ధికి సింగరేణి వాటాలో 20శాతం నిధులు కేటాయించాలని మున్సిపల్ కౌన్సిల్ ఫోరం రాష్ట్ర చైర్మన్ రామునాయక్ కోరారు. శుక్రవారం ఆయన 'సాక్షి'కి పలు విషయాలు వెల్లడించారు. సింగరేణి సీఎండీ బలరాంనాయక్, మున్సిపల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ తదితరులకు లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఉత్తర తెలంగాణకే గుండెకాయ రామగుండం

గోదావరిఖని: రామగుండం ఉత్తర తెలంగాణకు గుండెకాయలా నిలుస్తోందని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్‌యాదవ్ అన్నారు. ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయాన్ని గోదావరిఖనిలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో పార్టీని గ్రామగ్రామాన విస్తరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గోలివాడ ప్రసన్నకుమార్, నాయకులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించండి

- కలెక్టర్ శ్రీహర్షకు విన్నవించిన లద్నాపూర్ గ్రామస్తులు



కలెక్టర్‌కు విన్నవిస్తున్న లద్నాపూర్ భూ నిర్వాసితులు

రామగిరి: ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2 విస్తరణ కోసం భూములు, ఇల్లు కోల్పోయిన లద్నాపూర్ భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని శుక్రవారం కలెక్టర్ కోయ శ్రీహర్షకు భూ నిర్వాసితులు విన్నవించారు. ఓసీపీ–2 విస్తరణలో భాగంగా సుమారు 283 మందికి ఆర్అండ్ఆర్ పరిహారం అందలేదని కలెక్టర్‌కు తెలిపారు. స్పందించిన కలెక్టర్ లద్నాపూర్ గ్రామస్తుల ఆర్అండ్ఆర్ సమస్య పరిష్కరించాలని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారని, కమిటీ ఏర్పాటు చేసుకొని భూనిర్వాసితులు రావాలన్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. భూ నిర్వాసితులు సత్యనారాయణ, రాంచందర్, శ్రీనివాస్, చంద్రయ్య ఉన్నారు.

లేబర్ సెస్ మినహాయించాలి

పన్నూర్, రత్నాపూర్ గ్రామంచాయతీల్లో లద్నాపూర్ ఆర్అండ్ఆర్ కాలనీలో ఇంటి నిర్మాణ అనుమతి రుసుం మినహాయింపు ఇవ్వాలని కలెక్టర్‌కు భూనిర్వాసితులు వినతిపత్రం అందజేశారు. సింగరేణి ఓసీపీ–2 విస్తరణలో ఇళ్లు కోల్పోయిన తమకు ఒకశాతం లెబర్ సెస్ నుంచి మినహాయించి ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇప్పించాలని కోరారు.

బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్: ప్రమాదాల్లో మృతి చెందిన బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పలు మండలాలకు చెందిన మృతుల కుటుంబాలకు పట్టణంలో శుక్రవారం చెక్కులు అందజేశారు. కొన్నిరోజుల క్రితం జమ్మికుంటకు చెందిన కొమ్ము కొమురయ్య మేకల కాపరి ఓదెల మండలంలోని జీలకుంట గ్రామ శివారు ప్రాంతంలో మేకలు కాస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మరణించాడు. ప్రభుత్వం విద్యుత్‌శాఖ ద్వారా రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని అతడి సతీమణి కొమ్ము లక్ష్మికి అందించారు. ఓదెల మండలం రూపునారాయణపేటకు చెందిన వనపర్తి రమణయ్య ఎడ్లు పొలంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాయి. కాగా వారికి విద్యుత్‌శాఖ సహకారంతో రూ.40వేల సాయాన్ని రమణయ్యకు అందించారు. కాంగ్రెస్ ఓదెల, సుల్తానాబాద్ మండలాల అధ్యక్షులు మూల ప్రేమ్‌సాగర్ రెడ్డి, చిలుక సతీశ్, మాజీ సర్పంచ్ మినుపాల ప్రకాశ్‌రావు, దుగ్యాల సంతోష్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజలింగం, గరిగె శ్రీనివాస్, శివ, మహేందర్, నన్ను, విద్యుత్‌శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అనాథ చిన్నారులకు సాయం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని ఆశన్నపల్లెకు చెందిన మంద భాగ్యమ్మ–ఐలయ్య దంపతులు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు గ్రామానికి వచ్చి చిన్నారులను చూసి చలించిపోయారు. అనాథలైన చిన్నారులు మనీష, అభిలాష్‌ను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. లకుమారి సంఘం రాష్ట్ర నాయకులు కూస రవి ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ.75వేలు అందించారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, మాజీ సర్పంచులు వెంకన్న, మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సదయ్య, నాయకులు కలీమొద్దీన్, మోహన్, మొండయ్య, శ్రీనివాస్, రాయమల్లు, అనంతరెడ్డి పాల్గొన్నారు.

సివిల్ కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న సివిల్ కాంట్రాక్టర్లు

రామగిరి: ఆర్జీ–3 ఏరియాలో సివిల్ కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం డైరెక్టర్ పా ఎన్.వి.కె.శ్రీనివాస్, కార్పొరేట్ సివిల్ జీఎం సూర్యనారాయణకు వినతిపత్రాలు అందజేశారు. శుక్రవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో కలిసి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. సింగరేణి ఉన్నతాధికారులు సానుకులంగా స్పందించి సివిల్ కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సివిల్ కాంట్రాక్టర్లు రాజలింగు, రాంరెడ్డి, రాజమొగిళి, టి.కృష్ణ, నాడెం సమ్మయ్య, నాడెం శంకర్ పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి



పెద్దపల్లిరూరల్: నీళ్లు పోస్తున్న చైర్‌పర్సన్ మమత



ధర్మారం: కస్తూర్బా విద్యాలయంలో..



పాలకుర్తి: బసంత్‌నగర్‌లో ర్యాలీ

పెద్దపల్లిరూరల్: ప్రతీ ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి కోరారు. స్వచ్ఛదనం.. పచ్చదనంలో భాగంగా పెద్దపల్లిలోని ఎస్సారెస్పీ ఆర్ఎస్‌డీ–4 కాలువ పక్కన పెద్దమ్మనగర్‌లో శుక్రవారం మొక్కలు నాటారు. కమిషనర్ ఆకుల వెంకటేశ్, అటవీశాఖ అధికారి మంగిలాల్, మేనేజర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

ధర్మారం: మండలంలోని బొట్లవనపర్తి పరిధిలోని చెరువు కట్టవద్ద మండల స్థాయి అధికారులు మొక్కలు నాటారు. మేడారం సాంఘిక సంక్షేమ బాలికల విద్యాలయంలో మొక్కలు నాటారు. ధర్మారం కస్తూర్బా విద్యాలయంలో మొక్కలు నాటారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో రమేశ్, అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి స్వాతి, సెక్షన్ ఆఫీసర్ స్వామి, ఏపీవో రమేశ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్: పట్టణంలో స్వచ్ఛదనం పచ్చదనం ర్యాలీ ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం పూసాల రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శోభా శంకర్, ఇంటర్ నోడల్ ఆఫీసర్ కల్పన, ప్రిన్సిపాల్ రాంచందర్‌రెడ్డి, మేనేజర్ అలీమోద్దిన్ పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని పలు గ్రామాల్లో మొక్కలు నాటారు. తహసీల్దార్ స్వర్ణ, ఎంపీవో మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్‌రావు, ఏపీఎం సుధాకర్ పాల్గొన్నారు.

జూలపల్లి: జూలపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. మండల ప్రత్యేకాధికారి, వెటర్నరీ ఏడీ శంకర్, ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

రామగిరి: పరిసరాల పరిశుభ్రత బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డీపీవో ఆశాలత అన్నారు. మండలంలోని రత్నాపూర్‌లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఎంపీడీవో శైలజారాణి, ఎంపీవో ఉమేశ్ పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ చైతన్యపురి కాలనీలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించారు.

పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో శశికళ, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ దేవదాసు మొక్కలు నాటారు. మండల పంచాయతీ అధికారి సుదర్శన్ పాల్గొన్నారు.

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం వనమహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో ఎం.ఏ.అలీం అవగాహన కల్పించారు.

గోదావరిఖనిటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ, బాలుర జూనియర్ కళాశాల ఎన్‌సీసీ కేడెట్స్, ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మొక్కలు నాటారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మేయర్ అనిల్‌కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ ఓజ పాల్గొన్నారు.

మంథని: మంథనిలో మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా తమ్మచెరువుకట్ట వరకు ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమ, కమిషనర్ గుట్టల మల్లికార్జున్, మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **సింగరేణి సోలార్ లైట్ల బిగింపు**

రామగిరి: మండలంలోని రత్నాపూర్‌లో శుక్రవారం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సోలార్ లైట్లను యాజమాన్యం బిగించింది. సింగరేణి నిర్వాసిత గ్రామమైన నాగెపల్లిలో సోలార్ లైట్లు, గ్రామాభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు సింగరేణి అధికారులను కోరారు. ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–1 ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా రెమిడేషన్ ప్లాన్ కింద జీఎం ఎన్.సుధాకర్‌రావు, ఓసీపీ–1 పీవో ఎస్.రాధాకృష్ణ సోలార్ లైట్లు మంజూరు చేశారు.

● **చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి**

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని సాంబయ్యపల్లికి చెందిన దాశెట్టి అనసూర్య(78) గురువారం రాత్రి పురుగుల మందు తాగగా శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం అనసూర్య భర్త అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యాడు. అనసూర్య అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మనస్థాపం చెంది పురుగులు మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కూతురు కస్తూరి విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

● **రెండో డివిజన్‌లో విద్యుత్ లైట్ల బిగింపు**

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండో డివిజన్ భీముని పట్నం, ఇందిరమ్మకాలనీ, న్యూపీకే రామయ్య కాలనీలోని ప్రధాన కూడళ్లలో ఎన్టీపీసీ రామగుండం సీఎస్సార్ సహకారంతో విద్యుత్ లైట్ల బిగింపు ప్రారంభమైనట్లు కాంగ్రెస్ డివిజన్ ఇన్‌చార్జ్ మడిపల్లి మల్లేశ్ తెలిపారు.

● **కనీస వేతన జీవో సవరించాలి**

జ్యోతినగర్: పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాల జీవోను వెంటనే సవరించాలని ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు లేబర్ గేట్ వద్ద జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా శుక్రవారం ప్లకార్డులతో నిరసన చేపట్టారు. జేఏసీ నాయకులు చిలుక శంకర్, శంకర్, లక్ష్మారెడ్డి, జమీల్, రాజమల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● **ఆర్జీ–1 అధికార ప్రతినిధిగా కిరణ్‌బాబు**

గోదావరిఖని: ఆర్జీ–1 అధికార ప్రతినిధిగా కిరణ్‌బాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆర్జీ–1 పర్సనల్ మేనేజర్‌గా పనిచేస్తున్న కిరణ్‌బాబును ఇక్కడే అధికార ప్రతినిధిగా నియమించారు. తోటి అధికారులు సిబ్బంది సన్మానించారు.

● **ఉపాధ్యాయులకు సత్కారం**

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం మూలసాలలో పనిచేసి పదోన్నతిపై బదిలీ అయిన ఉపాధ్యాయులు తుమ్మ లక్ష్మణ్, ఫాజిల్‌ను శుక్రవారం గ్రామస్తులు సత్కరించారు.

● **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం**

ఫెర్టిలైజర్‌సిటీ/గోదావరిఖనిటౌన్: గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో 33/11 కేవీ సెంటర్ల మరమ్మతు పనుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ చెర్ల శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని గౌతమినగర్, రామ్‌మందిర్, జనగాం, అల్లూరు సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

సుల్తానాబాద్ మండలంలో..

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని నారాయణపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శంకర్ తెలిపారు.

● **ఘనంగా ఉత్తర నక్షత్ర పడిపూజ**

యైటింక్లయిన్‌కాలనీ: శ్రీఅయ్యప్పస్వామి ఉత్తర నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం రాత్రి యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో మహాపడిపూజ నిర్వహించారు.

● **మార్కెట్ పనులు ప్రారంభించండి**

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని అంతర్గాం మండలం కుందనపల్లిలో జిల్లా గొర్రె, మేకల మార్కెట్ యార్డు పనులను పెంపకందారు సంఘాల సమన్వయంతో ప్రారంభించాలని గొర్రెల పెంపకందారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి కోరారు. కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి బీపీ మండల్ చిత్రపటం, జ్ఞాపిక బహూకరించారు.

● **రేషన్‌షాపు ఏర్పాటు చేయండి**

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని రాయదండి గ్రామంలో నూతనంగా రేషన్‌షాపు ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని రాయదండి మాజీ సర్పంచ్ ధర్మాజి కృష్ణ శుక్రవారం పెద్దపల్లి ఆర్డీవో గంగారాంకు వినతిపత్రం అందజేశారు.

● **సింగరేణి ఐరన్ సామగ్రి పట్టివేత**

గోదావరిఖని: సింగరేణి సంస్థ నుంచి ఐరన్ స్క్రాప్ చోరీకి పాల్పడుతున్నారు. పలుమార్గాల ద్వారా సంస్థ ఐరన్ సామగ్రిని తరలిస్తున్నారు. ఆర్జీ–2 ఏరియాలో మొదటి షిఫ్ట్‌లో సీహెచ్‌పీ నుంచి వీర్లపల్లి వైపు సైకిల్‌రిక్షాలో ఐరన్ గాడర్లను తరలిస్తుండగా సెక్యూరిటీ సిబ్బంది శుక్రవారం పట్టుకున్నారు. అయితే సెక్యూరిటీ సిబ్బందిని చూసి రిక్షాను వదిలిపెట్టి పరారయ్యాడు. పోలీసులకు ఫిర్యాదు చేశారు

● **గ్రామాల్లో మెడికల్ క్యాంపులు**

రామగిరి: మండలంలోని కల్వచర్ల, బేగంపేట గ్రామాల్లో శుక్రవారం మండల వైద్యాధికారి ప్రదీప్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు.

● **ఆలయంలో కుంకుమ పూజలు**

యైటింక్లయిన్‌కాలనీ: శ్రావణ మాసంలో తొలి శుక్రవారం పురస్కరించుకొని యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.

● **క్విట్ ఇండియా డే**

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా డే నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శించారు.

రామగిరి: బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2 గనిలో క్విట్ ఇండియా డే సందర్భంగా నిరసన తెలిపారు.



జ్యోతినగర్: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లోని పలు ప్రాంతాల్లో పశువులు రోడ్లపై తిరుగుతుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాత్రివేళల్లో రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలో వీధిలో రోడ్డుపై పెద్ద సంఖ్యలో పశువుల గుంపు ఉండడంతో ప్రజలు ఇంటి ముందుకు రాలేని పరిస్థితి. పశువుల యజమానులకు నోటీసులు ఇవ్వడంతో పాటు రోడ్డుపై పశువులు ఉండకుండా చర్యలు తీసుకోవాలి. – విజేందర్‌రెడ్డి, స్థానికుడు

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 97053 46608

రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలి



గని మ్యాప్ పరిశీలిస్తున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: పూర్తిస్థాయి రక్షణ పాటించిన తర్వాతే ఉత్పత్తిపై దృష్టి సారించాలని ఆర్జీ–1 జీఎం డి.లలిత్‌కుమార్ సూచించారు. శుక్రవారం ఆయన జీడీకే–11గనిని సందర్శించారు. ఈ సందర్భంగా గని ఏజెంట్ కార్యాలయంలో గనిలోని పనిస్థలాలను మ్యాప్‌ద్వారా పరిశీలించారు. అనంతరం మొదటి షిఫ్ట్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. మ్యాన్‌రైడింగ్ ద్వారా గనిలోకి వెళ్లి 3సీమ్, కంటిన్యూస్ మైనర్–2ను తనిఖీ చేసి పలు సూచనలు అందజేశారు. గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించాలని సూచించారు. గని ఏజెంట్ చిలక శ్రీనివాస్, గని ఇన్‌చార్జి మేనేజర్ బి.మల్లేశం, గ్రూప్ ఇంజనీర్ రాందాస్, డీవైఎస్ఎస్ఈ హనుమాండ్లు, పిట్ ఇంజనీర్ రాకేశ్ ఉన్నారు.

స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

గోదావరిఖని: స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆర్జీ–2 జీఎం సూర్యనారాయణ సూచించారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం సమావేశం నిర్వహించారు. వేడుకలకు వచ్చే వారికి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అధికారులు సంతోష్‌కుమార్, రాజేంద్రప్రసాద్, ఎర్రన్న, ధనుంజయ, సురేశ్‌బాబు, డాక్టర్ మహిపాల్ పాల్గొన్నారు.

పర్సనల్ మేనేజర్‌కు సన్మానం



సన్మానిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియా పర్సనల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న ముప్పిడి రవీందర్‌రెడ్డిని శుక్రవారం ఓసీపీ–2 గనిలో ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 డివిజన్ ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బ్రాంచ్ కార్యదర్శి సత్రం సమ్మయ్య, పిట్ సెక్రటరీలు కె.ఎస్.చారి, ఆర్.మనోహర్, నాయకులు ఎల్లంకి రామరావు, ఉయ్యాల కుమార్‌స్వామి, ఓదెలు, తిరుపతి పాల్గొన్నారు.

బదిలీ అధికారికి సన్మానం



సన్మానిస్తున్న జీఎం కె.వెంకటేశ్వర్లు

రామగిరి: ఏపీఏ ఏరియా ఇంజనీర్‌గా విధులు నిర్వహించి పదోన్నతిపై కార్పొరేట్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం జీఎంగా బదిలీపై వెళ్తున్న బి.సీతారామంను శుక్రవారం జీఎం కార్యాలయంలో ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం బి.సత్యనారాయణ, ప్రాజెక్టు అధికారి కె.నాగేశ్వరరావు, ప్రాజెక్టు ఇంజనీర్ టి.రఘురాం, అధికారులు పాల్గొన్నారు.



రామగిరి: సెంటనరీకాలనీలో పుట్ట వద్ద పూజలు



జ్యోతినగర్: పుట్టలో పాలు పోస్తున్న మహిళలు

ఘనంగా నాగుల పంచమి

శ్రావణ శుక్రవారం, నాగులపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించారు. – సాక్షి నెట్‌వర్క్



యైటింక్లయిన్‌కాలనీ: విశ్వకర్మ శివాలయంలో

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



రామగిరి: సెంటనరీకాలనీ పన్నూర్ క్రాస్‌రోడ్‌లో

గోదావరిఖని: ఇండియన్ యూత్‌కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రీగల్ షూమార్టు సర్కిల్‌లో జెండా ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టారు.

మంథని: యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం మంథని డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. మంథనిలో మండల యూత్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు.

రామగిరి: సెంటనరీకాలనీ పన్నూర్ క్రాస్‌రోడ్‌లో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.

జూలపల్లి: యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అసెంబ్లీ కార్యదర్శి గాగిరెడ్డి దేవేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని దుర్గయ్యపల్లె ప్రభుత్వ పాఠశాల విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఆకుల రాజన్న, రాములు, లక్ష్మణ్‌ను శుక్రవారం సత్కరించి, జ్ఞాపిక బహూకరించారు.

మొగిలి మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

ముత్తారం: కాంగ్రెస్ మండలం మాజీ అధ్యక్షుడు బాలసాని మొగిలిగౌడ్ మృతి తీరని లోటని కాంగ్రెస్ నేత దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. మొగిళిగౌడ్ జ్వరంతో చనిపోయిన విషయం విదితమే. అతడి కుటుంబాన్ని శుక్రవారం శ్రీనుబాబు పరామర్శించారు.